క్లుప్తంగా

క్రీస్తు బోధనలు అనుసరణీయం


మాట్లాడుతున్న కరుణాకర్

సత్తుపల్లిరూరల్: ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయమని ఎస్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ అన్నారు. సత్తుపల్లిలో హోప్ మినిస్ట్రీస్ నిర్వహిస్తున్న జాతీయ ప్రార్థనా పండుగలు 4వ రోజు ముగింపు సభలో ఆయన మాట్లాడారు. ప్రపంచ శాంతిని స్థాపించటానికి మానవుడిగా ఏసు జన్మించారని వివరించారు. ఈ కార్యక్రమంలో హోప్ మినిస్ట్రీస్ డైరెక్టర్ శ్యామ్యూల్ జాషువా గద్దం, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్‌పాల్, సిల్వియ జయదీప్, సంజయ్ ఆనంద్, దేవసహాయం, బాలస్వామి, నిరీక్షణరావు, సత్యానందం, వేణుగోపాల్, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ప్రజాపాలన'ను ఘనంగా నిర్వహించాలి


సమీక్ష నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్

వైరా: ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ సూచించారు. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలపై మున్సిపల్ శాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా 2న, కౌన్సిలర్లతో విజయోత్సవ ర్యాలీ తదితర అంశాలపై కార్యాచరణ నిర్వహించి పలు సూచనలు చేశారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చింతల వేణు, వార్డు అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం

ముదిగొండ: మండలంలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి డిసెంబర్ 2నుంచి 15వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారిణి డాక్టర్ అరుణాదేవి తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, ఎంపీఓ వాల్మీకీ కిషోర్, హెల్త్ సూపర్‌వైజర్ లత, ఏఎన్ఎం రత్నకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ముదిగొండ: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలను శనివారం బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రాజు, రియాజ్, శ్రీను, నాగరాజు, పండు, తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేపట్టిన సమగ్ర శిక్షా ఉద్యోగులు


నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

వైరారూరల్: వైరాలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట శనివారం సమగ్ర శిక్షా ఉద్యోగులు నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులను 100 రోజులల్లో రెగ్యూలర్ చేయడంతో పాటు పేస్కేల్ అందిస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించి నేటి వరకు హామీని అమలు చేయలేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పీఆర్టీయూ, యూటీఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. నిరసన కార్యక్రమంలో రవిబాబు, యేసు కృపా, అజిత, ప్రేమలీల, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

సత్తుపల్లిరూరల్: మండలంలోని సదాశివునిపేట గ్రామానికి చెందిన సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినుకొండ కృష్ణ ఇటీవల ప్రమాదంలో గాయపడగా ఆయనను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ శనివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేవరావు, చల్లగుళ్ల నర్సింహారావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకర్షణీయంగా.. అవగాహన కలిగేలా


సత్తుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో..



ఆకర్షణీయమైన బొమ్మలతో స్వాగతం పలుకుతూ..


గోడలపై ఆకట్టుకునేలా చిత్రాలు..



గొడుగుకు వేలాడుతూ వారాల పేర్లు..



రంగులను గుర్తించేలా..

సండే స్పెషల్

అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్తరూపు

సత్తుపల్లిటౌన్: ప్రభుత్వం పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాలకు రాగానే ఆకట్టుకునేలా రకరకాల బొమ్మలు.. ఆకర్షణీయమైన చిత్రాలతో కొత్తరూపును సంతరించుకుంటున్నాయి. ప్రాజెక్టుల పరిధిలో ఎంపిక చేసిన కేంద్రాలను రంగులతో చూడముచ్చటగా తీర్చిదిద్దారు. అంగన్‌వాడీ కేంద్రాల గోడలన్నింటినీ పిల్లలను ఆకర్షించేలా చిత్రాలు వేసి.. వాటి సాయంతోనే చిన్నారులకు బోధిస్తున్నారు. పిల్లలకు విజ్ఞానం.. వినోదం లభి స్తుండటం.. ఈ బొమ్మలను చూపిస్తూ కథలు చెబు తూ.. పాటలు నేర్పుతూ పాఠ్యాంశాలు బోధిస్తున్నా రు. దీంతో పిల్లలో ఆసక్తి పెంపొందుతోందని సీడీపీ ఓ కనకదుర్గ, సూపర్‌వైజర్ రమాదేవి పేర్కొన్నారు.

స్వాగతం పలుకుతూనే..

అంగన్‌వాడీ కేంద్రాలలోకి స్వాగతం పలుకుతూ పాఠశాలలోకి బ్యాగులతో పిల్లలు నవ్వుతూ వచ్చే చిత్రాలు, గుడ్ హాబిట్స్, రంగుల్లు గుర్తించే జోకర్ చిత్రం, మనిషిలో అవయవాలను గుర్తించే బాలుడి బొమ్మ, గొడుగుకి వేలాడుతూ వారాల పేర్లు, చేతిలో ఉన్న గాజు పాత్రలో చేప పిల్లలు ఎగురుతుంటే బాలుడు చూస్తున్న చిత్రం.. అబ్బుర పరుస్తున్నాయి. తల్లిఒడిలో లాలన పొందుతున్న చిన్నారి చిత్రాలే ఈ కేంద్రాలకు ధీటుగా సత్తుపల్లి–3 అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు చార్టులు, అట్ట ముక్కలు, స్పాంజ్‌ల సహాయంతో కేంద్రం నిండా విజ్ఞానం, వినోదాత్మకంగా సందేశాలతో చిత్రాలు గీసి ఏర్పాటు చేశారు. ఈ కేంద్రానికి దూర ప్రాంతాల నుంచి వచ్చి చూసి ఆకర్షితులైన చిన్నారులు ఆసక్తిగా చూస్తున్నారు.

ఘనంగా 'రైతు పండుగ' సంబరాలు


బోనకల్: వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షిస్తున్న రైతులు


కల్లూరురూరల్: కోరట్లగూడెం రైతు వేదికలో..

తల్లాడ/కల్లూరురూరల్/బోనకల్: తల్లాడ, బోనకల్, కల్లూరు మండలంలోని కోరట్లగూడెం రైతు వేదికల్లో శనివారం రైతు పండుగ సంబురాలు ఘనంగా జరిగాయి. మహబూబ్ నగర్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి రైతు పండుగా లైవ్ ప్రోగ్రాంను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తల్లాడ, బోనకల్, కోరట్లగూడెం రైతు వేదికలో నిర్వహించగా.. రైతులు, అధికారులు తిలకించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు ఆదరించారన్నారు. రైతు రుణమాఫా, రూ.500 బోనస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి.తాజుద్దీన్, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి.వీరారెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, వ్యవసాయాధికారిణి ఎం.రూప, ఏఈఓలు అనూష దీపిక, ఎస్సై తోట నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, జోసఫ్, మల్లిఖార్జున్‌రావు, రామారావు, నరసింహారావు, బుద్ధిసాగర్, వెంకటేశ్వర్లు, రామప్పారావు, మండల వ్యవసాయాధికారి పసుపునూరి వినయ్‌కుమార్, ఏఈఓలు పాల్గొన్నారు.

ఇది రైతు ప్రభుత్వం


ఎమ్మెల్యే రాగమయి, దయానంద్‌లను సన్మానిస్తున్న రైతులు

సత్తుపల్లి: దొరలపాలన కాదని.. ప్రజాప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లి మండలం కొత్తూరు రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు సదస్సు బహిరంగ సభను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. అనంతరం సీఎం రేవత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, చల్లగుళ్ల నర్సింహారావు, ఉడతనేని అప్పారావు, గాదె చెన్నారావు, తోట సుజలరాణి, మందపాటి ముత్తారెడ్డి, తుంబూరు కృష్ణారెడ్డి, గొర్రెమారులు రామ్మోహన్‌రెడ్డి, మేకా సతీష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఏడీఏ శ్రీనివాసరెడ్డి, ఏఓ శ్రీనివాస్, పింగళి సమేలు, మందపాటి పద్మజ్యోతిరెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోండి


మాట్లాడుతున్న 6వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్

సత్తుపల్లిటౌన్: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని 6వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని శ్రీవాణి బాలికల జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. వినియోగదారుల చట్టాలు, భారత న్యాయ చట్టాలను వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి షేక్.మీరాఖాసీం పోక్సో, గృహహింస చట్టాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి షేక్.ఆయేష సరీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.ఆడమ్స్, ఏసీపీ ఎ.రఘు, ప్రిన్సిపాల్ పాల ప్రవీణ్‌రెడ్డి, న్యాయవాదులు ఎస్.విజయ్‌కుమార్, వెంట్రాప్ రజిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలాభిషేకం

కల్లూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు పండుగ ముగింపు సందర్భంగా కల్లూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏఎంసీ ,ఐర్మన్ భాగం నీరజాదేవి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ప్రభాకర్‌చౌదరి, యాకూబ్‌అలీ, అర్జున్‌రావు, మోహన్‌నాయక్, పుల్లారావు, ఏఎంసీ కార్యదర్శి అజ్మీర పంతులు, సూపర్‌వైజర్ జగదీష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముదిగొండ: విద్యుత్ లైన్లు మరమ్మతులు చేపడుతున్నందున ముదిగొండ సబ్ స్టేషన్ పరిధిలోని పారిశ్రామిక ఫీడర్–1లో పారిశ్రామిక వినియోగదారులకు ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ నిలిపివేయడం జరుతుందని విద్యుత్ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా యడవల్లి, యడవల్లి లక్ష్మీపురం గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు.. న్యూలక్ష్మీపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ముత్తారంలో కోటి దీపోత్సవం


ముదిగొండ: ముత్తారంలో కోటి దీపోత్సవ కార్యక్రమంలో మల్లు నందిని, భక్తులు


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ముదిగొండ: కార్తీకమాసం సందర్భంగా ముత్తారంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ప్రాంగణంలో కోటి దీపోత్సవం కార్యక్రమం శనివారం రాత్రి వైభవోపేతంగా నిర్వహించారు. అర్చకులు బొర్రా వాసుదేవాచార్యులు, బొర్రా శ్రీనివాసచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఊంజల సేవ, నామసంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. కోటిదీపోత్సవం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తుళ్లూరి జీవన్‌బాబు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం..

కారేపల్లి: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని.. కారేపల్లిలోని శ్రీవిఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ స్వామి(శివాలయం) దేవాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణమహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సాగసాయిశర్మ ఆధ్వర్యంలో నరసింహారావు–మాధవి దంపతులు పీటల మీద కూర్చొని కల్యాణ క్రతువును నిర్వహించారు. శివుడికి అతిప్రీతిపాత్రమైన కార్తిక మాసం ఆఖరి శుక్రవారం కావటంతో భక్తులు అధిక సంఖ్యలో ఉదయం నుంచి శివాలయానికి చేరుకొని, శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయ భక్త మండల కమిటీ సభ్యులు సురేందర్ మనియార్, చిన్ని శ్రీనివాసరావు, గుడెల్లి శ్రీనివాసరావు, యర్రా చక్రపాణి, యర్రా మాధవ్, రాము ధరక్, ఓరుగంటి రాజు, అర్కాల బాలకృష్ణ, ఆమంచి బుచ్చిబాబు, చౌడవరపు రమేష్, చిన్ని ప్రవీణ్, అద్దంకి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల పాదయాత్రకు సంఘీభావం


పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న దృశ్యం


ఏన్కూరు: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ.. సూర్యాపేట నుంచి భద్రాచలం వకు చేపట్టిన పాదయాత్ర శనివారం ఏన్కూరుకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక ఉద్యమకారులు పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి వారికి మద్దతిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా కన్వీనర్ బాబు, తెలంగాణ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, గణేష్, దేవదాస్, రాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఏఈఓకు సన్మానం


ఏఈఓ ప్రకాశంను సన్మానిస్తున్న దృశ్యం

కారేపల్లి: సింగరేణి మండలంలో గత 13సంవత్సరాలుగా ఏఈఓగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ప్రకాశం ను శనివారం స్థానికులు ఘనంగా సన్మానించారు. రొట్టమాకురేవు రైతువేదిక భవనంలో జరిగిన 'రైతు పండుగ' కార్యక్రమంలో భాగంగా స్థానిక అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి బి.అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగంలో పదవి విరమణ సహజమని, విధినిర్వాహణలో ప్రజల మన్ననలు పొందటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నరేష్, మహేష్, ప్రమీల, చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, సొసైటీ ఉపాధ్యక్షులు ధరావత్ మంగీలాల్, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్యయాదవ్, హీరాలాల్, డేగల ఉపేందర్, రైతులు ధరావత్ భద్రునాయక్, బానోత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక


ప్రియదర్శిని

ఎర్రుపాలెం: ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ప్రభుత్వ అధికారులు శనివారం ఖమ్మం పట్టణంలో రెనవబుల్ ఎనర్జీ సోర్సెస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని మీనవోలు గ్రామంలోని శ్రీభాస్కర పాఠశాల విద్యార్థిని అయిలూరి ప్రియదర్శిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రియదర్శినిని జిల్లా విద్యాశాఖ అధికారి ఏటూరి సోమ శేఖరశర్మ, ఎంఈఓ మురళీమోహన్, శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ భట్ల పెనుమర్తి సూర్యనారాయణ, డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు అభినందించారు

బీజేపీ సభ్యత్వాల నమోదు


సభ్యత్వ పత్రాలను జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణకు అందజేస్తున్న నాయకులు

చింతకాని: బీజేపీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ తెలిపారు. చింతకాని మండలంలో చేపట్టిన పార్టీ సంస్థాగత క్రియాశీలక సభ్యత్వాలను మండల నాయకులు పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడికి అందజేశారు. మండలంలో ఉన్నటువంటి 49 బూత్‌లలో ఇప్పటివరకు 22 బూత్‌లలో సభ్యత్వాల నమోదును పూర్తి చేసినట్లు మండల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రముఖులు ఒక్కలంక సుబ్రహ్మణ్యం, సభ్యత్వాల ప్రముకులు అనంతు ఉపేందర్, ఎన్నికల అధికారి రాఘవరావు, నాయకులు కోటేశ్వరరావు, రామారావు, మండల అధ్యక్షుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

విరిగి పడితే ప్రమాదమే..


కల్లూరు నుంచి తిరువూరు వెళ్లే జాతీయ రహదారిపై ఎండిపోయి పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న చెట్టు

కల్లూరురూరల్: కల్లూరులోని ఎన్నెస్పీ రింగ్‌రోడ్డు సమీపంలో తిరువూరు వెళ్లే జాతీయ రహదారిపై ఎండిపోయిన వృక్షాలు ప్రమాదకరంగా మారాయి. వృక్షాలు పూర్తిగా ఎండిపోయి చెట్టు కొమ్మలు విరిగి పడిపోతున్నాయి. ఈ రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారులు ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని భయపడుతున్నారు. ఆ సమయంలో ద్విచక్ర వాహనాలు కానీ.. ఇతర వాహనదారులు కాని ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రమాదాలు జరగకుండా సత్వరమే ఆర్అండ్‌బీ శాఖ అధికారులు ఎండిపోయిన చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల వన సమారాధన


బోనకల్: భోజనం చేస్తున్న విద్యార్థులు

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల, రాయన్నపేట పాఠశాలల విద్యార్థులు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శనివారం వన సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు బత్తినేని నాగప్రసాద్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువులు అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు ముందున్నాయన్నారు. స్నేహాన్ని, సమైక్యతను పెంచేదే వన సమారాధన అన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో గడిపి.. సహపంక్తి భోజనాలు చేశారు.

● కొణిజర్ల: మండల కేంద్రంలోని కొణిజర్లలోని సమత సూపర్‌జెమ్స్ పాఠశాల విద్యార్థులు శనివారం వన సమారాధన నిర్వహించారు. బొట్లకుంట గ్రామంలోని మామిడితోటలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా ఆటపాటలతో గడిపారు. కరస్పాండెంట్ కొణతం ఉమాశంకరరావు విద్యార్థులచే పలు రకాలు ఫన్నీ గేమ్స్ ఆడించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

యాదవ కులస్తులు..

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలోని వీరభద్రం మామిడితోటలో శనివారం పలు గ్రామాలకు చెందిన యాదవ సంఘం కులస్తులు వన సమారాధన మహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఉసిరి చెట్టుకు పూజలు చేసి వన దేవతలను ఆరాధించారు. సామూహికంగా భోజనాలు చేశారు. అనంతరం కుల పెద్దలను సత్కరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, మొగిలి అప్పారావు యాదవ్, బొర్రా నారాయణ యాదవ్, విజయలక్ష్మి , నాగరాజు, కాశేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

8న సీపీఎం డివిజన్ మహాసభ


మల్లారంలో పార్టీ మహాసభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మధిర: మండలంలోని మల్లారం గ్రామంలో డిసెంబర్ 8వ తేదీన నిర్వహించనున్న సీపీఎం మధిర డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు శీలం నర్సింహారావు తెలిపారు. మహాసభకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలానికి చెందిన సుమారు 500 మంది ఎంపిక చేయబడిన పార్టీ ప్రతినిధులచే మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, మండల కార్యదర్శి మందా సైదులు, నాయకులు తేలప్రోలు కృష్ణ, షేక్ ఉద్దండు సాహెబ్, గుండ్లపల్లి లక్ష్మీనారాయణ, షేక్ నాగుల్‌మీరా, ఉపేంద్ర, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



మధిర: ప్రభుత్వ పాఠశాలను బంద్ చేయిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు


వైరాలో..

మధిర: రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యాన తలపెట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ శనివారం విజయవంతమైంది. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఫుడ్ పాయిజన్‌తో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని, మధ్నాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంపై ప్రభుత్వం దృష్టి సారించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ నాయకులు క్రాంతి, సాయి, మణికంఠ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

● ఏన్కూరు: ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ మండలంలో శనివారం విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రతాప్, రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదరిస్తుందన్నారు. కార్యక్రమంలో నరేష్, సాయి, గోపి, ఉపేందర్ పాల్గొన్నారు.

● వైరా: వైరాలో పలు విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫుడ్ పాయిజన్ల ఘటనలపై సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు జార్జిరెడ్డి, మందా సురేష్, భూక్యా ప్రభుదేవా, మొక్క సురేష్, అజయ్, షకీల్, రోజిత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

● కొణిజర్ల: ప్రభుత్వ వైఖరిని నిరశిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను మూసివేయించారు. ఫుడ్ పాయిజన్ జరిగి చిన్నారులు చనిపోతున్నా.. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

● తల్లాడ: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బంద్‌లో భాగంగా తల్లాడలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లోని విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల శశికుమార్, సత్తెనపల్లి నరేష్, కార్తీక్, ఉపేందర్, రవి పాల్గొన్నారు.


తల్లాడలో..